క్లుప్తంగా

కార్యకర్తలకు అండగా కాంగ్రెస్



పాలకుర్తి టౌన్: కార్యకర్తలకు, నాయకులకు ఎలాంటి ఆపద వచ్చినా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. గురువారం సిరిసన్నగూడెం గ్రామానికి చెందిన కాలకోటి సంపత్ ఇటీవల మృతి చెందాడు. కాగా, సంపత్ భార్య రజితకు రూ. 2 లక్షల ఇన్సూరెన్సు చెక్కును ఝాన్సీ అందజేశారు. రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు చక్రాల రఘు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, గోనె మహేందర్‌రెడ్డి ఉన్నారు.

నివాళి



లింగాలఘణపురం: మండలంలోని పటేల్‌గూడేనికి చెందిన బీఆర్‌ఎస్ అధికార ప్రతినిధి బోయిని రాజు తండ్రి, మాజీ ఎంపీపీ బోయిని శిరీష మామ బోయిని రాములు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా, గురువారం ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజయ్య పటేల్‌గూడేనికి చేరుకొని మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో జెడ్పీ చైర్మన్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ వంశీధర్‌రెడ్డిలతో పాటు మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ముఖ్యనాయకులు ఉన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో కొత్తూరు లక్ష్మయ్యకు..

జనగామ రూరల్: సీపీఐ నాయకుడు కొత్తూరు లక్ష్మయ్య వర్ధంతిని సీపీఐ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ మేరకు గురువారం లక్ష్మయ్య చిత్రపటానికి జిల్లా కార్యదర్శి రాజారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతం కోసం పని చేసిన గొప్ప ఉద్యమ నాయకుడు లక్ష్మయ్య అని, సొంత స్థలాన్ని పార్టీ కార్యాలయానికి ఇచ్చిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.

ఆర్థికసాయం

జనగామ: జనగామ పట్టణంలోని గణేష్ స్ట్రీట్ ఏరియాలోని ఓ టైలర్ షాపులో పని చేస్తున్న కార్మికుడు చింతకింది శ్రీనివాస్(45) గురువారం అనారోగ్యంతో మృతి చెందగా, యూనియన్ నాయకులు పరామర్శించి, అండగా ఎంటామని బాధిత కుటుంబానికి భరోసా కల్పించారు. అనంతరం యూనియన్ తరుపున రూ.13వేల ఆర్థిక సాయం అందించారు. ది జనగామ టైలర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు చక్రాల బాలకృష్ణ, ప్రతినిధులు పొన్నం యాదగిరి, బండారి స్వామి, చక్రాల కుమార్ తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్ కార్యకర్త కుటుంబానికి..

బచ్చన్నపేట: రామచంద్రాపూర్‌లో ఇటీవల మృతి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త దాసారం చంద్రమౌళి కుటుంబానికి గ్రామ కార్యకర్తలు, ఎంపీటీసీ కలిసి రూ.10వేల ఆర్థికసాయం, 50 కిలోల బియ్యం గురువారం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు, గ్రామ ఎంపీటీసీ దూడల కనుకయ్య, నాయకులు చీర నర్సయ్య, నాగేష్, పాల్గొన్నారు.

బాల్యస్నేహితులు ఆర్థికసాయం

దేవరుప్పుల: మండల కేంద్రానికి చెందిన గట్టగళ్ల రాజు మృతి చెందగా బాధిత కుటుంబానికి బాల్యస్నేహితులు గురువారం ఆర్థిక సాయం అందజేశారు. బాధిత కుటుంబ పరిస్థితిపై చలించిన క్లాస్‌మేట్స్ గూగుల్‌పే ద్వారా రూ.16 వేలతోపాటు సహచరుడు గుండు సుధాకర్ రూ.4 వేలు కలిపి మొత్తం రూ.20 వేలను అందజేశారు. మృతుడికి ముగ్గురి కూతుళ్ల విద్యాభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని ఓదార్చారు. సీతారాంపురం సర్పంచ్ రెడ్డి రాజుల రమేష్, బీఆర్‌ఎస్ నాయకుడు జోగు సోమనర్సయ్య, నల్ల మధు, జె.బలరాం, ఆలకుంట్ల వెంకన్న,సిహెచ్.రమేశ్,యామ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

స్థలం కేటాయించాలి

బచ్చన్నపేట: జనగామ జిల్లా కేంద్రంలో పెరిక సంఘం నూతన భవనాన్ని నిర్మించేందుకు స్థలాన్ని కేటాయించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ముత్తినేని వెంకటరమణ కోరారు. ఈ మేరకు గురువారం పట్టణంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని కలిసి పలు సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. నాయకులు మల్లయ్య, పేరం రాము, మాడిషెట్టి కృష్ణమూర్తి, సందెల బాలసిద్దులు, మల్యాల హరినాథ్, ఈర్ల శివరాములు తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న స్వీపర్ల దీక్ష

జనగామ రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న స్వీపర్ల సమస్యలు తక్షణం ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం మండల పరిషత్ కార్యాలయం వద్ద కొనసాగుతున్న దీక్షకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. అంజయ్య, అయోధ్య, మల్లేషం, లాలు, రాములు, భాస్కర్, యాదయ్య, పర్షరాములు తదితరులు పాల్గొన్నారు.

నర్మెట: సమ్మెలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి సిద్దులు



స్టేషన్‌ఘన్‌పూర్: సమ్మెకు మద్దతు తెలుపుతున్న సీఐటీయూ నాయకుడు యాకయ్య



బచ్చన్నపేట: ర్యాలీ నిర్వహిస్తున్న జీపీ సిబ్బంది



తరిగొప్పుల: సమ్మెలో పాల్గొన్న జీపీ సిబ్బంది



జీపీ కార్మికులను పర్మనెంట్ చేయాలి

సాక్షి నెట్‌వర్క్: గ్రామ పంచాయతీలో పని చేస్తున్న కార్మికులను వెంటనే పర్మనెంట్ చేయాలనే డిమాండ్‌తో జిల్లా వ్యాప్తంగా గురువారం మండల పరిషత్ కార్యాలయాల వద్ద సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా, మండల శాఖ నాయకులు మాట్లాడుతూ జీఓ 60ని సవరించి ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించి సిబ్బందిని పర్మనెంట్ చేయడంతోపాటు వేతనాలు పెంచాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయకార్యదర్శులుగా నియమించాలని అన్నారు. హక్కులు సాధించే వరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు. సమ్మెకు సీఐటీయూ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచ్‌లు సంఘీబావం తెలిపారు. సమ్మెలో గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘం నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



చిల్పూరు: సమ్మెలో పాల్గొన్న కార్మికులు



కొడకండ్ల: సమ్మెకు మద్దతు తెలుపుతున్న సర్పంచ్‌లు



దేవరుప్పుల: మాట్లాడుతున్న టీఎస్‌జీపీయూకేఎస్ జిల్లా అధ్యక్షుడు వెంకన్న

నూతన కమిటీ ఎన్నిక

దేవరుప్పుల: తెలంగాణ గ్రామ ఉద్యోగుల, కార్మిక సంఘం మండల నూతన కార్యవర్గం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులుగా బస్వ రామచంద్రు, సంగి కరుణాకర్‌ను ఎన్నుకున్నట్లు ఆ విభాగం జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న తెలిపారు. ఉపాధ్యక్షులుగా గొడిశాల సోమయ్య, కొంగరి సుధాకర్, ధరావత్ రమేష్, సహాయ కార్యదర్శులుగా కారుపోతుల శంకర్, గుగులోతు రమేష్,భాషిపాక ఎల్లయ్య,లక్ష్మీ, కోశాధికారిగా ఎడవెల్లి వెంకట్ రెడ్డి, సహాయ కోశాధికారిగా గనగాని ఉప్పలయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పైండ్ల వెంకటరమణ, కార్యవర్గ సభ్యులుగా ఉత్తెపు ఐలయ్య, జోగు ఎల్లయ్య, ఉప్పుల ఐలయ్య, జోగు కలమ్మ,బానోతు సైదులు,జాటోతు బుచ్చమ్మ ఎన్నికైనట్లు వివరించారు.

పద్మశాలీలు సంఘటితం కావాలి

జఫర్‌గఢ్: సమస్యల పరిష్కారం కోసం పద్మశాలీలు సంఘటితం కావాలని పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు డాక్టర్ మామిడాల సోమనారాయణ కోరారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మండలంలోని తమ్మడపల్లి (జి)లో పద్మశాలీల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సంఘం మండల అధ్యక్షుడు సోమనారయణ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలీ కులస్తులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈరభత్తిని అంజయ్య, కూరపాటి రాజు, రాజేంద్రమ్, మురళి ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



బచ్చన్నపేట: మండల కమిటీతో ధర్మభిక్షం

బచ్చన్నపేట: విద్యార్థులు కళాశాల స్థాయి నుంచే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ భిక్షం అన్నారు. గురువారం మండలంలో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కె.రాజు, కార్యదర్శి ముఖేష్, ఉపాధ్యక్షులుగా దీక్షిత, సంజన, గణేష్, సహాయ కార్యదర్శులుగా పూజ, కీర్తన, సాయిరామ్, కమిటీ సభ్యులు శ్రుతి, సౌమ్య, సాగర్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ కళాశాల బాలికల వసతి గృహాన్ని ఉపయోగించుకోవాలి

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రంలోని ఎస్సీ కళాశాల బాలికల వసతి గృహాన్ని విద్యార్థినులు ఉపయోగించుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం వసతి గృహాల్లో వసతులపై సర్వే నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా వసతి గృహాల్లో ఇంకా సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం హాస్టల్ నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షురాలు ఉమాదేవి, కార్యదర్శి రేణుకలు ఎన్నికయ్యారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కవులు, రచయితలు

జనగామ: ఈనెల 9న శ్రీ శ్రీ కళావేదిక హైదరాబాద్ శాఖ ఆధ్వర్యంలో మహానగరంలో జరగనున్న జాతీయ శతాధిక కవి సమ్మేళన పోస్టర్‌ను గురువారం జిల్లా కేంద్రం లో శ్రీశ్రీ కళావేదిక జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళావేదిక రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు లగిశెట్టి ప్రభాకర్, కవులు కళాకారుల ఐక్యవేదిక ప్రతినిధి జి.కృష్ణ, కవి హృదయం సాహిత్య వేదిక ప్రతినిధి పెట్లోజు సోమేశ్వరాచారి, రచయితల సంఘం ప్రతినిధి అయిలా సోమనర్సింహాచారి, పొట్టబత్తిని భాస్కర్, గడ్డం మనోజ్ కుమార్, చిలుమోజు సాయికిరణ్, చాపల మహేందర్, వరూధిని పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశ పురోగతి సాధ్యం

రఘునాథపల్లి: బీజేపీతోనే దేశ పురోగతి సాధ్యమని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వల్లాల ఉపేందర్ అన్నారు. గురువారం గిరిజన మోర్చా నాయకుడు బానోత్ చందర్‌నాయక్ ఆధ్వర్యంలో మండలంలోని కోమళ్లలో ఇంటింటికి బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ తొమ్మిదేళ్లలో ప్రధాని మోదీ చేసిన అభివృద్ధిని తెలియచేశారు. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాల కరపత్రాలను గ్రామస్తులకు అందజేశారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మంద వెంకటేష్‌యాదవ్, యాదవ్‌కిషోర్, వడితం యాదగిరి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు అందజేస్తున్న ఉపేందర్, వెంకటేష్

ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి



మాట్లాడుతున్న మాజీ జెడ్పీటీసీ స్వప్న

బచ్చన్నపేట: విద్యార్థులు చిన్ననాటి నుంచే ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని మాజీ జెడ్పీటీసీ వేముల స్వప్నసాగర్‌గౌడ్ అన్నారు. గురువారం ఎపిరోక్ విద్యా సహాయోగ్ కార్యక్రమంలో భాగంగా ఎపిరాక్ టిక్నో సంస్థ వారిచే మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రూ.1.10 లక్షల విలువైన బ్యాగులు, డ్రాయింగ్, నోట్ బుక్స్, జామెట్రీ బాక్స్, పెన్, పెన్సిల్, ఎరేజర్లను అందజేశారు. ఈ సందర్భంగా సంస్థకు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ రీజనల్ మేనేజర్ కిరణ్‌కుమార్, సభ్యులు మునిరాజ్, తిరుపతి, స్వప్న, అమ్రితకుమార్, విజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహిస్తాం..



మాట్లాడుతున్న ప్రవీణ్

బచ్చన్నపేట: మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని వైఎస్సార్ టీపీ నాయకుడు బొడ్డు ప్రవీణ్ అన్నారు. గురువారం మండలంలోని కొడవటూర్‌లోని శ్రీ సిద్దేశ్వరాలయంలో వైఎస్సార్ జయంతి పురస్కరించుకొని ఘనంగా అభిషేకాలు, అర్చనలు, పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ రేపు (శనివారం) వైఎస్సార్ జయంతి సందర్భంగా మండలకేంద్రంలో అన్నదాన కార్యక్రమాలు, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, వృద్ధులకు, రోగులకు పండ్ల పంపిణీ లాంటి సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. వైఎస్ అభిమానులు, నాయకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, నరేష్ బాబు తదితరులు ఉన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ రఘురామకృష్ణ

బచ్చన్నపేట: గ్రామాల్లోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అందుకు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించి పల్లె ప్రగతి పనులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పల్లెప్రగతిలో చేపట్టిన నిర్మాణాలను పూర్తి చేసి గ్రామస్తులకు వినియోగంలోకి తీసుకురావాలన్నారు. వన నర్సరీల్లో వంద శాతం మొక్కలను రక్షించాలని అన్నారు.

కడియం జన్మదినోత్సవానికి పార్టీ శ్రేణులు తరలిరావాలి

రఘునాథపల్లి: ఈ నెల 8న మండల కేంద్రంలోని ఏఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే కడియం జన్మదినోత్సవ వేడుకలకు బీఆర్‌ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి రావాలని జిల్లా రైతుబంధు సమితి సభ్యుడు, మాజీ జెడ్పీటీసీ మారుజోడు రాంబాబు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన బీఆర్‌ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నీతి నిజాయితీతో నియోజకవర్గ అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తూ తన రాజకీయ జీవితంలో మచ్చ లేని నేతగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి నిలిచాడని అన్నారు. గ్రామ గ్రామానికి గోదావరి జలాలు అందజేస్తున్న ఘనత కడియంకే దక్కిందన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ మలక్పురం లక్ష్మయ్యగౌడ్, నాయకులు తూముకుంట్ల సురేందర్‌రెడ్డి, గవ్వాని నాగేశ్వర్‌రావు, గొరిగె రవి, ప్రకాష్‌రెడ్డి, గైని శ్రీనివాస్, భూక్య హుస్సేన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాంబాబు

అభినందనీయం

దేవరుప్పుల: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు పాటుపడడం అభినందనీయమని పాలకుర్తి సీఐ విశ్వేశ్వర్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల(చెర్ల)లో ఏల సోమసుందర్, మంజుల ఆధ్వర్యంలో రూ.15 వేలతో 75 మంది విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతల సాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి సర్పంచ్ ఈదునూరి రమాదేవినర్సింహ్మారెడ్డి, ఎంపీటీసీ తోటకూరి రేణుక కిష్టయ్య, ఎస్సైలు రమేష్‌నాయక్, కొంరెల్లి, శ్రీకాంత్, హెచ్ఎం అంబటి అంజయ్య, ఉపాధ్యాయురాలు ఉమారాణి, డాక్టర్ ఎల అనిల్, నీరటి కుమార్, పల్సం నర్సయ్య, వేణు పాల్గొన్నారు.



విద్యార్థులకు షూ పంపిణీ చేస్తున్న సీఐ

‘డబుల్’ సభ రసాభాస

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని నమిలిగొండ గ్రామంలో డబుల్‌బెడ్రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం గురువారం నిర్వహించిన గ్రామసభ రసాభాసగా జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని నమిలిగొండ గ్రామానికి మొత్తం 30 ఇండ్లు మంజూరు కాగా 513 దరఖాస్తులు వచ్చాయి. దాంతో గ్రామంలో రెవెన్యూ అధికారులు ఇంటింటా సర్వే చేసి ప్రభుత్వ నిబంధనల మేరకు 36 మంది లబ్ధిదారుల జాబితాను తయారు చేశారు. ఈ క్రమంలో లబ్ధిదారుల ఎంపిక కోసం నమిలిగొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ డ్యాగల ఉప్పలస్వామి అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. సభకు ముఖ్య అతిథిగా తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్ హాజరుకాగా లబ్ధిదారుల ముసాయిదా జాబితాను ఆర్ఐ అర్జున్ చదివి వినిపించారు. కాగా, లబ్ధిదారుల జాబితాలో తమ పేర్లు లేవని, ఇళ్లు, భూములు ఉన్నవారినే ఎంపిక చేశారంటూ సభకు వచ్చిన గ్రామస్తులు నిరసన తెలిపారు. తమకు ఇళ్లు, భూములు లేవని, ఏ ప్రాతిపదికన ఎంపిక చేశారంటూ రెవెన్యూ అధికారులతో వాగ్వివాదం చేశారు. కాగా లబ్ధిదారుల జాబితాలో కేవలం ఎస్సీలు, బీసీల పేర్లు మాత్రమే ఉన్నాయని, ఓసీలలో పేదలు లేరా అంటూ కాంగ్రెస్ జిల్లా నాయకుడు కుందూరు అశోక్‌రెడ్డి అధికారులతో వాదించారు. సభ రసాభాస కావడంతో తహసీల్దార్ మాట్లాడుతూ ఇది ఫైనల్ జాబితా కాదని, ఎమైనా అభ్యంతరాలుంటే లిఖిత పూర్వకంగా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఆర్ఐ రవీందర్, ఎంపీటీసీ పురమాని రజాక్‌యాదవ్, ఉపసర్పంచ్ రాంచంద్రు, పంచాయతీ కార్యదర్శి జేసుమణి, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు మోటం ప్రభాకర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



వాగ్వివాదం చేస్తున్న గ్రామస్తులు

జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు పాటుపడాలి



స్టేషన్‌ఘన్‌పూర్: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

స్టేషన్‌ఘన్‌పూర్: భారత దేశ తొలి ఉప ప్రధాని, సమతావాది బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ రవి, స్థానిక సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్, శంకర్, తోట సత్యం పాల్గొన్నారు.

ఘన్‌పూర్ గ్రామ పంచాయతీలో..

స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈఓ సత్యనారాయణ, ఉపసర్పంచ్ నీల ఐలయ్య, వార్డు సభ్యులు ఉన్నారు.



జనగామ: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సామాజిక ఉద్యమ నాయకుడు..

జనగామ రూరల్: పరిపాలన దక్షుడు, సామాజిక ఉద్యమ నాయకుడు బాబూ జగ్జీవన్ రామ్ దేశానికి ఎంతో సేవ చేశారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌజ్ వద్ద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



జనగామ రూరల్: జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కాంగ్రెస్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ వర్ధంతి

జనగామ: పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ మెంబర్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో గురువారం మాజీ ఉప ప్రధాని, డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా నాయకులు సిద్దారెడ్డి, మోటే శ్రీనివాస్, ఆలేటీ సిద్దిరాములు, లింగాల నర్సిరెడ్డి, పిట్టల సతీష్, శ్రీనివాస్, బీరప్ప, తాటి కనుకస్వామి, దాసరి క్రాంతి, అర్షద్ రహమాన్ పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణకు కృషి చేయాలి

జనగామ రూరల్: నులి పురుగుల నివారణకు కృషి చేయాలని వైద్యాధికారి శ్రీవిద్య అన్నారు. ఈ మేరకు గురువారం పట్టణంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలకు శిక్షణ ఇచ్చారు. 20వ తేదీన 1–19 ఏళ్ల పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు వేయాలని, ఆ రోజు వేసుకోని వారికి 27వ తేదీన వేయాలని సూచించారు. డాక్టర్ శరత్, రహమాన్ ఉన్నారు.

సుభద్ర కుటుంబానికి అండగా ఉంటాం



ఓదార్చుతున్న జిల్లా కార్యదర్శి కనకారెడ్డి

బచ్చన్నపేట: హత్యకు గురైన నక్కవానిగూడెం శివారు సదాశివ పేట గ్రామానికి చెందిన గుండని సుభద్ర కుటుంబానికి అండగా ఉంటామని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. గురువారం సుభద్ర మృతదేహానికి రీ పోస్టుమార్టం నిర్వహించే ప్రదేశానికి వెళ్లి ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం మాట్లాడుతూ పోస్టుమార్టంలో జరిగిన తప్పులు బయటకు వచ్చి బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ పార్టీ తోడు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సాంబరాజు యాదగిరి, బూడిద గోపీ, జోగు ప్రకాష్, సుంచు విజేందర్, వెంకటేష్, బూడిద అంజమ్మ, ఎండీ.గౌసియా పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

చిల్పూరు: ప్రైవేట్ వాహన డ్రైవర్లు బీమా ఇన్సూరెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ బొమ్మిశెట్టి బాలరాజు అన్నారు. మండల కేంద్రంలోని చిల్పూరుగుట్ట వద్ద గురువారం తెలంగాణ సేవా టాక్సీ ఆల్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ రమేష్ తో కలిసి 130 మందికి ప్రమాద బీమా ఇన్సూరెన్స్ కార్డులను బాలరాజు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రజనీకుమార్, గోవిందు ప్రవీన్, చొక్కయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి కాపాడుకోవడానికి ప్రాణాలైనా ఇస్తాం..

బచ్చన్నపేట: మండలంలోని పోచన్నపేటలోగల తమ స్థిరాస్తిని కాపాడుకోవడానికి ప్రాణాలైనా ఇస్తామని బాధిత రైతు నర్ర వెంకట్‌రెడ్డి, భార్య అరుణ, కుమారుడు సంతోష్‌రెడ్డి తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ పోచన్నపేట శివారులో 584/బి సర్వే నంబర్‌లోని 8 ఎకరాల భూమిలో మామిడి తోటను సాగుచేసి జీవనం పొందుతున్నామని అన్నారు. అట్టి భూమిని వెంకట్‌రెడ్డి చెల్లెలు పోతుగంటి అరుంధతి ఎలాంటి ఆధారాలు లేకుండా 4 ఎకరాల భూమిని అక్రమంగా పట్టా చేసుకొని రియల్టర్లకు విక్రయించిందన్నారు. ఆ భూమిని పంపకాలు చేసుకోకుండానే విక్రయించడంతో కొనుగోలుదారులు తమ ఇష్టానుసారం మొత్తం రోడ్డు పక్కనే తమకు దారి లేకుండా హద్దులను నిర్ణయిస్తున్నారని అన్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ విషయమై డయల్ 100కు కాల్ చేస్తే పోలీసులు వచ్చి పనులను ఆపాలని చెప్పినా తర్వాత అలాగే చేస్తున్నారని అన్నారు. దీనిపై సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.



వివరాలు తెలుపుతున్న బాధిత రైతు కుటుంబ సభ్యులు

కొత్త రైతులకు పంట రుణాలివ్వాలి

జనగామ రూరల్: స్కేల్ ఆఫ్ రూల్స్ ప్రకారం కొత్త రైతులకు పంట రుణాలు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందునాయక్ అన్నారు. ఈ మేరకు గురువారం సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం చందు మాట్లాడుతూ బ్యాంకులు రెన్యూవల్ పేరుతో పాత రుణాలను కొత్త రుణాలుగా మార్చే బుక్ అడ్జెస్ట్‌మెంట్ విధానం ఆపాలన్నారు. బీరయ్య, మిట్యానాయక్, సురేష్, వినోద్ ఉన్నారు.